# ‘భూభారతి’తో శాశ్వత పరిష్కారం

● కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

**కోదాడరూరల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చిమిర్యాల రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చి ప్రభుత్వ భూములను మాయం చేసిందని, రైతుల భూ సమస్యలను పెంచిందని విమర్శించారు. రైతుల భూములను శాటిలైట్‌తో సర్వే చేసి హద్దులతో కూడిన పత్రాలను అందజేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీఓ సూర్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ కొత్త రఘుపతి, కొత్త గుర్వయ్య, తూమాటి వరప్రసాద్‌రెడ్డి, మందలపు శేషు, ఇర్ల సీతారాంరెడ్డి, పూర్ణ, శైలజ, బెంజిమెన్, శరబేశ్వరరావు, సాధినేని అప్పారావు తదితరులు ఉన్నారు.

**నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి**

**కోదాడరూరల్ :** మండలంలో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. మండలంలోని చిమిర్యాలలో రూ.20 లక్షల ఉపాధిహామీ నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. చిమిర్యాలలో భవనాన్ని నాలుగు నెలల్లో పూర్తి చేయడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వీవీ రాంచందర్‌రావు, ఎంపీఓ పాండురంగన్న, పీఏసీఎస్ చైర్మన్ కొత్త రఘుపతి, కొత్త గుర్వయ్య, తూమాటి వరప్రసాద్‌రెడ్డి, ఇర్ల సీతారాంరెడ్డి, పూర్ణ, ప్రసాద్, మందలపు శేషు, పీఆర్ ఏఈ రాము ఉన్నారు.


కోదాడరూరల్ : చిమిర్యాలలో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

**పాలకి అర్జున్ సేవలు మరువలేనివి**

**కోదాడరూరల్ :** కోదాడ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాలకి అర్జున్ చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని దోరకుంటలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాలకి అర్జున్ నూతన విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. రెండు పర్యాయాలు సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా, పార్టీ మండల అధ్యక్షుడిగా పనిచేసిన అర్జున్ గ్రామ అభివృద్ధికి కృషి చేసి ప్రజలు మన్నలు పొందారని అన్నారు. వారి కుటుంబానికి పార్టీ, తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఇర్ల సీతారాంరెడ్డి, గద్దల వెంకటేశ్వర్లు, పాలకి సురేష్, చౌడం హనుమంతరావు, పత్తిపాక వెంకటేశ్వర్లు, ఎస్‌కె.ఖలీల్, జబ్బార్, అర్జున్ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


కోదాడరూరల్ : అర్జున్ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

**ఎమ్మెల్యే పద్మావతి పరామర్శ**

**నడిగూడెం :** మండలంలోని చెన్నకేశ్వాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాలడుగు ప్రసాద్ (59) ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. అలాగే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మేకల లక్ష్మయ్య (65) ఈ నెల 15న మృతి చెందారు. మృతుల కుటుంబాలను సోమవారం ఎమ్మెల్యే పద్మావతి పరామర్శించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇల్లును ఆమె పరిశీలించారు. అక్కడే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆమె జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

## టోల్‌గేట్ నుంచి ఫ్రీగా పంపాలని రాస్తారోకో

**నేరేడుచర్ల :** నల్లగొండ- సూర్యాపేట జిల్లాల సరిహద్దు అయిన నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి వద్ద గల ఆలగడప టోల్ గేట్ నుంచి స్థానికుల వాహనాలను ఉచితంగా పంపాలని డిమాండ్ చేస్తూ నేరేడుచర్ల అఖిలపక్ష నాయకులు చిల్లేపల్లి వద్ద జడ్చర్ల-కోదాడ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ అక్కడకు చేరుకొని ఆందోళనను విరమింపజేసే ప్రయత్నం చేసినా వారు వినకపోగా ఆందోళనకారులను చెదరగొట్టే సమయంలో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నేరేడుచర్ల అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ.. ఆలగడప టోల్‌గేటు నుంచి 20 కిలో మీటర్ల మేర గల గ్రామాల ప్రజల వాహనాలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని టోల్ గేట్ యాజమాన్యానికి విన్నవించినా ఫలితం లేకపోవడంతో ఆందోళనకు దిగాల్సి వచ్చిందని తెలిపారు. నిత్యం నేరేడుచర్ల -మిర్యాలగూడకు రాకపోకలు జరిపే స్థానికుల నుంచి టోల్ చార్జీలు వసూలు చేస్తుండడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఏ టోల్ గేటు నుంచి అయినా 20 కిలో మీటర్ల మేర చార్జీలు లేవని, కేవలం ఆలగడప టోల్ గేట్ వద్ద వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ నాయుడు, బీఆర్ఎస్ నియోజకవర్గ నేత రాపోలు నవీన్, చిలకరాజు శ్రీను, కోమట్రాజు వెంకట్, అరుణ్‌కుమార్, వడ్లమూడి ఉపేందర్, యడవల్లి నర్సిరెడ్డి, పోరెడ్డి బుచ్చిరెడ్డి, భరత్, వివేక్, చందమళ్ల నవీన్‌కుమార్, హుస్సేన్, అక్బర్ తదితరులు ఉన్నారు.


చిల్లేపల్లి వద్ద రాస్తారోకో చేస్తున్న అఖిల పక్ష నాయకులు

## అడ్మిషన్ల కోసం వినూత్న ప్రచారం

**నడిగూడెం :** 2025- 26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీయట్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు వినూత్న ప్రచారం చేపడుతున్నారు. ఆటో ద్వారా ప్రచార కార్యక్రమాన్ని సోమవారం స్థానిక కళాశాలలో ప్రిన్సిపాల్ డి.విజయనాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నడిగూడెం, మునగాల, మోతె మండలాలలో అడ్మిషన్ల కోసం ప్రచారం చేశారు. అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.


కళాశాలలో ప్రచారాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ విజయ నాయక్

## ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు

**మోతె :** మండల కేంద్రంలో సోమవారం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు మాజీ ఎంపీపీ ముప్పాని ఆశా శ్రీకాంత్‌రెడ్డి మాతృనాయక్, సీనియర్ నాయకులు సామ చిన వెంకటరెడ్డి, బొక్క ఉపేందర్‌రెడ్డి, బొడ్డు సాలయ్య, చిరంజీవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కోదాడరూరల్ :** మండలంలోని చిమిర్యాలలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి జన్మదిన వేడుకలను ముందస్తుగా పీఏసీఎస్ చైర్మన్ కొత్త రఘుపతి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు.

**ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు**

**హుజూర్‌నగర్ :** జూన్ 17న కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి జన్మదినం పురస్కరించుకొని సోమవారం కాంగ్రెస్ హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, ఉపాధ్యక్షుడు కోడి ఉపేందర్‌యాదవ్‌లు ఎమ్మెల్యేను స్థానికంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు నోటుబుక్స్ అందజేశారు.


మోతెలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

## వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం

**హుజూర్‌నగర్ :** పట్టణంలోని శ్రీగోదా, పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం ఆలయంలో శ్రీగోదా, పద్మావతి, కల్యాణ వేంకటేశ్వర స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి, అమ్మ వార్ల ఉత్సవ మూర్తులను పట్టుపీతాంబరాలతో సుందరంగా అలంకరించి కల్యాణ వేదికపైకి తీసుకువచ్చారు. ఎదుర్కోలు, యజ్ఞోపవేతం తదుపరి జీలకర్ర బెల్లం, తాళి, తలంబ్రాలు, పూలబంతులాట, కల్యాణ ఘట్టాన్ని మంగళ వాయిద్యాల నడుమ కనుల పండువగా నిర్వహించారు. మంగళ నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాదాల వినియోగం గావించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో అర్చకులు, నిర్వహణ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

**కల్మలచెరువులో..**

**గరిడేపల్లి :** మండలంలోని కల్మలచెరువు గ్రామంలో శ్రీదేవి, భూదేవి సహిత శ్రీవేంకటేశ్వరస్వామి 25వ వార్షిక కల్యాణ మహోత్సవాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు వంగిపురం వినయ్ ఆచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి మంగళస్నానాలు, అభిషేకం చేశారు. సుప్రభాతం, తోరణ అలంకరణ, ప్రభోదిత ఆరగింపు, అలంకరణ, సహస్ర కుంకుమార్చన, ఎదుర్కోలు, స్వామివారి కల్యాణం జరిపారు. మాజీ సర్పంచ్ మూలగుండ్ల విజయ సీతారాంరెడ్డి కుమార్తె స్పందన- జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎస్ఐ చలికంటి నరేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రంగనాథ్, సీతారాంరెడ్డి, సత్యనారాయణ, చాంద్‌మియా, ముత్యాలు, సైదిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఆదిరెడ్డి, మోహన్, కృష్ణారెడ్డి, కృష్ణ, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్ : స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


గరిడేపల్లి : కల్యాణ వేడుకలో తాళిబొట్టు చూపిస్తున్న పురోహితులు


హుజూర్‌నగర్‌లో వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులు

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుల నియామకం

**హుజూర్‌నగర్ :** పట్టణంలోని బీసీ భవన్‌లో సోమవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 3వ వార్డు సంఘం యూత్ అధ్యక్షుడిగా గంజి శివ, ప్రధాన కార్యదర్శిగా కొట్టు శేఖర్, 10వ వార్డ్ సంఘం యూత్ అధ్యక్షుడిగా చిలక రాజు సైదులును, మండలంలోని లక్కవరం గ్రామ సంఘ అధ్యక్షుడిగా ఓరుగంటి మధును నియమించారు. ఈమేరకు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాసరావు వారికి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు, మండల అధ్యక్షుడు గడ్డం అంజి యాదవ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, నాయకులు చీకూరి లీలావతి, నరసింహాచారి, కె.వెంకటేశ్వర్లు, కె.బ్రహ్మాచారి, వి.శ్రీనివాస్, వి.అఖిల్, అనీఫ్, ఆర్.ఇందిరమ్మ, కె.కృష్ణ, ఎం.సైదయ్య పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

**మునగాల :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి అన్నారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మునగాల మండలంలోని ఆకుపాములలో గల రైతు వేదికలో సీఎం వీడియో కాన్ఫరెన్స్ యూనిట్‌ను సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, వ్యవసాయ శాఖ ఏడీఓ డి.ఎల్లయ్య, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, మండల వ్యవసాయాధికారి బి.రాజు, విస్తరణాధికారి రేష్మ, పలు పార్టీల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

**రైతు వేదికల వద్ద సందడి**

**నేరేడుచర్ల :** మండలంలోని దిర్శించర్ల, కల్లూరు, చిల్లేపల్లి గ్రామాల్లో గల రైతు వేదికలలో సోమవారం సందడి నెలకొంది. ఆయా రైతు వేదికల్లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని రైతులు, అధికారులు వీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో తహసీల్దార్ సురిగి సైదులు, ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జావేద్, ఏఈఓలు అన్వేష్, సంధ్య, నిర్మల, నాయకులు, అధికారులు, రైతులు ఉన్నారు.

**రైతుల సందేహాల నివృత్తికి రైతు నేస్తం**

**పాలకవీడు :** రైతులకు సాగులో సందేహాల నివృత్తి, నూతన ఆవిష్కరణ కోసం ప్రభుత్వం రైతునేస్తం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మండల వ్యవసాయ అధికారి కళ్యాణచక్రవర్తి అన్నారు. సోమవారం మండలంలోని జాన్‌పహాడ్, బొత్తలపాలెం, గుడుగుంట్లపాలెం గ్రామాల్లోని రైతు వేదికలో సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులతో కలిసి పాల్గొని మాట్లాడారు. మండల ప్రత్యేక అధికారి శంకర్, తహసీల్దార్ కమలాకర్, ఎంపీడీఓ లక్ష్మి, నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.


మునగాల :ఆకుపాములలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

**మోతె :** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని రైతు వేదికల్లో సోమవారం రైతునేస్తం కార్యక్రమంలో రైతులు, అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సీతారాంనాయక్, తహసీల్దార్ ఎం.వెంకన్న, ఇన్‌చార్జ్ ఎండీఓ ఆంజనేయులు, ఏఈఓలు, ఆర్‌వి కరుణాకర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

**అనంతగిరి :** అనంతగిరి, లకారం, త్రిపురవరం వ్యవసాయ శాఖ క్లస్టర్ గ్రామాల్లోని రైతు వేదికలలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానాన్ని ప్రారంభించారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని అధికారులు, రైతులు వీక్షించారు. మండల ప్రత్యేకాధికారి డాక్టర్ శ్రీనివాసరావు, తహసీల్దార్ కె.హిమబిందు, వ్యవసాయాధికారి అందె సతీష్, ఏఈఓలు మహేశ్వరి, అన్వేష్ రాజ, వినోద్ ఉద్యానవన అధికారి అనిత, రైతులు బుర్ర పుల్లారెడ్డి, ముస్కు శ్రీనివాసరెడ్డి, గునుకుల గోపాలరెడ్డి, బాణోతు బాబు నాయక్, ఈదుల కృష్ణయ్య, కత్రం జ్ఞానేందర్‌రెడ్డి, నాగేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

**రైతు వేదికల్లో వీసీ యూనిట్ల ప్రారంభం**

**హుజూర్‌నగర్ (చింతలపాలెం) :** చింతలపాలెం మండల కేంద్రంతో పాటు కిష్టాపురం క్లస్టర్లలోని రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్స్‌ను సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి మంగళవారం రైతు నేస్తం ద్వారా రైతుల కోసం పంటలో మెళకువలు, శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వై శ్రీనివాస రెడ్డి, ఏఓ శశాంక్, ఏఈఓలు సంధ్య, భవాని, రైతులు పాల్గొన్నారు.


పాలకవీడు : జాన్‌పహాడ్ రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రైతులు


హుజూర్‌నగర్ : చింతలపాలెం రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రైతులు

## గాల్లో ఎగిరిన లారీ.. ఒక్కసారిగా భారీ శబ్దం

**మేళ్లచెరువు:** 32 టన్నుల సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ ఆదివారం రాత్రి మేళ్లచెరువు మండలం కందిబండ గ్రామ పరిధిలోని ప్రమాదానికి గురైంది. వివరాలు.. గతేడాది కురిసిన వానలకు కందిబండ గ్రామ శివారులో కోదాడ-మేళ్లచెరువు ప్రధాన రహదారిపై ఉన్న బ్రిడ్జి కూలిపోయింది. దీంతో అధికారులు బ్రిడ్జి పక్క నుంచి ప్రత్యామ్నాయ రోడ్డు వేశారు. కూలిన బ్రిడ్జి వద్ద మరమ్మతు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ నీరు వెళ్లడానికి గాను ప్రత్యామ్నాయ రోడ్డును తవ్వి కాలువ తీయించాడు. అక్కడ ఎటువంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. ఆదివారం రాత్రి మేళ్లచెరువు నుంచి కోదాడ వైపు సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ డ్రైవర్ అతివేగంగా కాలువ వద్దకు వచ్చి ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో.. లారీ సినిమాలో మాదిరిగా కాలువ పైనుంచి ఎగిరి కూలిన బ్రిడ్జి కింద ఉన్న కాంక్రీట్ దిమ్మెపై నిలిచిపోయింది. ఈ క్రమంలో పెద్ద శబ్దం రావడంతో సమీపంలోని కందిబండ గ్రామస్తులు అక్కడకు చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనలో లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.


కాంక్రీట్ దిమ్మెపై నిలిచిపోయిన లారీ

## మళ్లీ తెరపైకి విగ్రహాల ఏర్పాటు వివాదం

**చిలుకూరు :** మండలంలోని రామాపురం గ్రామంలో విగ్రహాల ఏర్పాటు వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. గ్రామంలో వైఎస్సార్ విగ్రహం ఉన్న ప్రదేశంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ నూతన విగ్రహం ఏర్పాటు చేశారు. ఆ విగ్రహం ఎదుటే ఓ వర్గం వారు ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తుండగా పోలీసులు నచ్చచెప్పి ఆపారు.

**అసలేం జరిగిందంటే..**

రామాపురం నుంచి కోదాడకు వెళ్లే ప్రధాన దారిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మాజీ ముఖ్యమంత్రులు వైఎస్సార్, ఎన్‌టీఆర్ విగ్రహాలు అనేక ఏళ్ల నుంచి ఉన్నాయి. గత ఏడాది గుర్తు తెలియని వ్యక్తులు మాజీ ముఖ్యమంత్రుల విగ్రహాలను వేర్వేరు సమయాల్లో ధ్వంసం చేశారు. దీంతో కాంగ్రెస్, టీడీపీ నాయకులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేశారు. ఇదిలా ఉండగా గత ఏడాది నవంబర్ చివరి వారంలో కొందరు వ్యక్తులు వైఎస్సార్ విగ్రహం ఎదుట రాత్రికి రాత్రే ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ఆ విగ్రహాన్ని తొలగించాలని, కొందరు అలాగే ఉంచాలని ఇలా రెండు వర్గాలుగా ఏర్పడడంతో వివాదం జరిగింది. పోలీసులు మరుసటి రోజు అర్ధరాత్రి ఆంజనేయస్వామి విగ్రహాన్ని అక్కడి నుంచి తొలగించి వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేశారు. దీంతో అప్పుడు ఆ సమస్య సద్దుమణిగింది. కాగా, వైఎస్సార్ విగ్రహం ఉన్న ప్రదేశంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన వైస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకున్న మరో వర్గం వారు వైఎస్సార్ విగ్రహం ఎదుట మళ్లీ ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తుండడంతో పోలీసులు వారికి నచ్చచెప్పి ఆపారు. ఈ విషయంపై కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించినట్లు తెలిసింది.


పోలీసులతో వాగ్వాదం చేస్తున్న పలువురు గ్రామస్తులు

### మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు


పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు, సిబ్బంది

**నేరేడుచర్ల :** వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మున్సిపాలిటీలోని కనకదుర్గమ్మ గుడి వద్ద, మండల పరిషత్ కార్యాలయం వద్ద గల మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయించారు. 4వ వార్డులో ర్యాలీ నిర్వహించి తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. మండల వైద్యాధికారిని పున్నా నాగిని, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, ఆశా వర్కర్లు, సమభావన సంఘాల సభ్యులు, ఆర్పీలు ఉన్నారు.

### వైభవంగా గంగమ్మ జాతర


కోదాడరూరల్ : బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

**కోదాడరూరల్ :** మండల పరిధిలోని గణపవరంలో యాదవుల కుల దైవం గంగమ్మ జాతరను సోమవారం ఘనంగా నిర్వంచుకున్నారు. మహిళలు బోనాలతో ఆలయం వద్దకు తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. యాదవులు డోలు, కత్తులతో సంప్రదాయ నృత్యాలు చేసి అలరించారు.

**రత్నవరంలో..**

**నడిగూడెం :** మండలంలోని రత్నవరం గ్రామంలో సోమవారం గంగమ్మ ఆలయం వద్ద జాతరను యాదవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యాదవులు సంప్రదాయ నృత్యాలతో బోనాలతో ఆలయానికి తరలివెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గంగమ్మ ఆలయంలో ప్ర త్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

### బీజేపీ విధానాలు దేశానికి ప్రమాదకరం

**మోతె :** ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ భారత రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తున్న బీజేపీ విధానాలు దేశానికి ప్రమాదకరమని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి విమర్శించారు. సోమవారం మండలంలోని విభళాపురంలో ఏర్పాటు చేసిన రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తూ దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తుందన్నారు. కులాలు, మతాల మధ్య వైషమ్యాలు సృష్టిస్తుందన్నారు. శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు చెబుతున్నా కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపకుండా మావోయిజాన్ని మట్టుపెడుతోందని అన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు, రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, మండల కార్యదర్శి ఎం.గోపాల్‌రెడ్డి, శ్రీను, పోతయ్య, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



### క్లుప్తంగా

**రైతు వేదికకు వాటర్ ప్యూరీఫయర్ బహూకరణ**


వాటర్ ప్యూరీఫయర్ అందజేస్తున్న దాత

**మునగాల :** మండలంలోని ఆకుపాములలో గల రైతువేదికకు రైతుల సౌకర్యార్థం గ్రామానికి చెందిన కేసగాని వీరబాబు జ్ఞాపకార్థం కుటుంబసభ్యులు సోమవారం వాటర్ ప్యూరీఫయర్ అందజేశారు. కార్యక్రమంలో కోదాడ ఆర్డీవో సూర్యానారాయణ, వ్యవసాయ శాఖ ఏడీఏ ఎల్లయ్య, ఏఓ బుంగా రాజు, ఏఈఓ రేష్మా, రైతులు కేసగాని వెంకటేశ్వర్లు, రమేష్‌రాజు, వెంకటనారాయణ, కేసగాని వీరబాబు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

**గౌరవ డాక్టరేట్ పొందిన నాగరాజుకు సన్మానం**


సన్మానిస్తున్న రజక సంఘం నాయకులు

**చిలుకూరు :** మండలంలోని ఆచార్యులగూడెం గ్రామానికి చెందిన మొలుగూరి నాగరాజు ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందాడు. ఈ సందర్భంగా సోమవారం గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో నాగరాజును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నల్లకుంట సీఐ మొగిలిచర్ల రవి, దుస్సా సత్యనారాయణ, చింతారెడ్డి లక్ష్మారెడ్డి, కొనకంచి వీరయ్య, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అంగన్‌వాడీలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం**


చిన్నారులకు అక్షరాభ్యాసం చేస్తున్న శిశు సంక్షేమ శాఖ సిబ్బంది

**నడిగూడెం :** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం అమ్మ బాట - అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం యోగాపై యోగా గురువు కుటుంబరావు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ మండల సూపర్‌వైజర్ రజిని, నడిగూడెం అంగన్‌వాడీ కార్యకర్తలు కొండలమ్మ, కవిత, సవిత, స్వర్ణకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**సెల్ టవర్ నిర్మాణం ఆపాలని వినతి**

**హుజూర్‌నగర్ :** పట్టణంలోని తిలక్ నగర్‌లో జనావాసాల మధ్య నిర్మిస్తున్న సెల్ టవర్‌ను తక్షణమే ఆపాలని స్థానికులు కోల్లపూడి దయాకర్, అల్వాల నరేష్, దగ్గుపాటి బాబురావు, కోల్లపూడి కళ్యాణ్ రావు కోరారు. ఈమేరకు సోమవారం సూర్యాపేటలో గ్రీవెన్స్ డేలో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తిలక్‌నగర్‌లో సెల్ టవర్ నిర్మిస్తే రేడియేషన్.. కాలనీ వాసుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు**


1వ తరగతిలో చేరుతున్న విద్యార్థులకు అడ్మిషన్లు ఇస్తున్న ఎంఈఓ

**కోదాడరూరల్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులు ఉన్నాయని ఎంఈఓ సలీంషరీఫ్ తెలిపారు. సోమవారం అడ్లూరులో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1వ తరగతిలో చేరుతున్న పలువురు విద్యార్థులకు అడ్మిషన్లు అందజేశారు. హెచ్ఎం సత్యనారాయణ, అంగన్‌వాడీ టీచర్ ఉమ, ఉపాధ్యాయులు కోటియా, అబ్దుల్‌హమీద్, సైదులు, చామంతి ఉన్నారు.

**దరఖాస్తుల స్వీకరణ**

**మఠంపల్లి :** మండలంలోని యాతవాకిళ్లలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ మంగారాథోడ్ రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. నాయకులు వంటిపులి శ్రీనివాస్, గుంటక కరుణాకర్‌రెడ్డి, రెవెన్యూ పంచాయతీరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

**విద్యార్థులకు డైరీలు పంపిణీ**

**చిలుకూరు :** మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం మిజోరం విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్, గ్రామానికి చెందిన ముత్తు వేముల, పాఠశాల హెచ్ఎం ఎస్‌జీ శివకుమారితో కలిసి డైరీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.